జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







శనివారం, జనవరి 10, 2026 పేజీలు: 8

## సింగోటం జాతరకు
# పకడ్బందీ ఏర్పాట్లు

- బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి
- 15 నుంచి 21 వరకు లక్ష్మనర్సింహాస్వామి ఉత్సవాలు
- ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం



**నాగర్ కర్నూల్ జూన్ 9**
**(ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)**
తెలంగాణ,ఆంధ్ర,కర్ణాటక రాష్ట్రాల నుండి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి,ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ముందుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ బాదావత్ సంతోష్ లక్ష్మ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వాదములను అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదానంతరం సింగోటం శ్రీలక్ష్మనరసిహాస్వామి ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో

- మిగతా 2లో..



## రెండో విడత డబుల్ బెడ్‌రూంలు పంపిణీకి
# పనులు పూర్తి చేయాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



2 లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు
# బాధ్యతగా కృషి చేయాలి

- -నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- -జిల్లా పోలీస్ శాఖకు ఋూ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత సైన్‌బోర్డుల వితరణ
- -విద్యార్థుల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రత చర్యలు
- -వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి**
**జనవరి 09 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం రోడ్డు భద్రతకు సంబంధించిన సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఋూ అధికారి మెగా గాంధీ, ఞూ మెంబర్ పోషల్ రాజేష్ కలిసి రోడ్డు భద్రత నియమాలు,

- మిగతా 2లో..




## లక్ష్యమే ఆయుధం..
# విజయం ఖాయం

### మహబూబ్‌నగర్‌లో ఘనంగా 'లక్ష్యసాధన - 2026' మోటివేషనల్ కార్యక్రమం



7 లో

# సింగోటం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాల నిర్వహణపై జరిగిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ..అబశ్రీశ్రీఅబశ్రీశ్రీ. ఈనెల 15 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీస్ శాఖాధికారులను ఆదేశించారు. జాతరలో తాగునీటి, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్యం వంటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో, జిల్లా అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మంత్రి ఆదేశించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూబాధ్యతాయుగంగా వ్యవహరించాలని ఏమాత్రం లోటుపాట్లు, పొరపాట్లు జరగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు.జాతరకు తరలి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా జాతరలో అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు, సూచించారు. మంత్రి ఆలయ ఆదాయం ఖర్చులపై సమీక్షించారు. ఆలయానికి నిధులు పెంపొందించే విధంగా ఆలయం సంబంధించిన అన్ని పనుల టెండర్లను ఆన్లైన్లోనే నిర్వహించాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు

అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. రాయలసీమ భక్తుల కోసం నందికొట్కూర్ కర్నూలు నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైతే సోమశిల, మంచాలకట్ట వద్ద టూరిజం శాఖకు చెందిన చిన్న బోట్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రథోత్సవం రోజున ప్రతి గ్రామం నుంచి బస్సు నడపాలని.. కొల్లాపూర్ డిపో నుంచేగాక ఇతర ప్రాంతాల నుంచి అదనపు బస్సులు తెప్పించాలని సూచించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతో పాటు అంబులెన్సు ఎక్కువగా అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. జాతర మైదానంలో ఉన్న ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేయాలని, గుండంలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని చెప్పారు. కట్టపైన, కిందిభాగంలో విద్యుద్దీపాలను సమకూర్చాలని, జాతరలోని గుడారాల నిర్వహణను గ్రామపంచాయతీ సిబ్బంది చూసుకోవాలని డిపిఓ ను ఆదేశించారు. గుట్కా, గంజాయి తదితర మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా 3 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోనున్నట్లు తెలిపారు.తీరు రోజు అత్యధిక శాతం భక్తులు దర్శించుకుంటారని, అందుకు తగ్గట్లు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా తేరు జరిగే సందర్భంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు చైన్ స్కెచ్చర్స్ వంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టిగా ఉంచాలని, సూచించారు. టూరిజం నుంచి ప్రత్యేకంగా ఐమాక్స్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.జాతర జరిగే రోజులు సంస్కృతిక శాఖ నుంచి కళాకారులను రాష్ట్రస్థాయి నుంచి కళాకారులను ఏర్పాటుచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. సింగటం జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జాతర రోజుల్లో ఆలయం వద్ద వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జాతరలో భక్తులకు నీటి సౌకర్యం ఉండేలా ఆయా చోట్ల తాగునీటి వసతి కల్పించాలని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాతరలో ఏ ఒక్క చిన్న సంఘటన జరగకుండా అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, భక్తులకు అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలోదేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఆదిత్య లక్ష్మణ్ రావు,కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, డి.ఎస్.పి శ్రీనివాసులు, ఈవో రంగారావు, సింగోటం సర్పంచ్ ఆదిరాల యాదయ్య గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు శ్రీరాములు, ఉమా శంకర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండ జెడ్పీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు మరియు తల్లిదండ్రుల దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రుల కోసం పాటల పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహించగా, విద్యార్థులకు పతంగుల పోటీలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తదుపరి నిర్వహించిన కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రధాన వక్తగా ప్రసంగించారు. నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతి పెద్ద భూతాలు మొబైల్ ఫోన్, టెలివిజన్ అని పేర్కొంటూ, వాటికి బానిసలై విలువైన జీవితాలను వృథ చేసుకుంటున్నారని హెచ్చరించారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బండికి రెండు చక్రాల్లాంటివారని, వారిద్దరిని అనుసంధానం చేసే ఇరుసు పాఠశాలేనని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉంటుందని సూచించారు. ప్రతి విద్యార్థి తన జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి సాధన కోసం నిరంతర కృషి చేయాలని పిలుపునిచ్చారు.



అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, చైర్పర్సన్ రాధా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సెటా క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నంబావి, జనవరి 9 (ప్రజాజ్యోతి)

చిన్నంబావి మండల కేంద్రంలో సెటా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్.అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. సెటా చిన్నంబావి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పీ.ఆర్. రాజేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూౌ సమాజంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రత్యేక విద్య రంగంలో ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో దగడపల్లి ప్రధానోపాధ్యాయులు గోవింద్, అయ్యవారిపల్లి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, సెటా జిల్లా కోశాధికారి వాల శివకుమార్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.అనంతరం సెటా నాయకులు మాట్లాడుతూౌ ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై రాజీ లేని ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్య అందించడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమని, వారి సంక్షమానికి సెటా ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ జోన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు "గో స్లో", సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, రాంగ్ రూట్లో వాహనాలు నడపరాదు అనే స్లోగన్లతో రూపొందించిన మొత్తం 18 రోడ్డు భద్రత సూచికల బోర్డులను జిల్లా పోలీస్ శాఖకు వితరణ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల సమీప ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలను నడపాలని సూచించారు. ఈ విలువైన సూచిక బోర్డులను అందించిన =ూ మెంబర్ పోషల్ రాజేష్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.

మొదటగా జిల్లా కేంద్రంలో ఈ సైన్‌బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయమని, తదుపరి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు మరియు ప్రధాన రహదారుల వద్ద ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. నేటి బాలలే భావి భారత పౌరులని, అలాంటి విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు మరియు రవాణా శాఖ సమన్వయంతో ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

అలాగే రోడ్డు నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా జిల్లా పరిధిలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, =× లు నరసింహ, విజయ్ భాస్కర్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత డబుల్ బెడ్‌రూంలు పంపిణీకి పనులు పూర్తి చేయాలి

**గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి డివిజన్):**

గద్వాలలో రెండో విడత రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందజేసేందుకు మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం గద్వాలలో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాలను,కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,మొదటి విడతలో రెండు పడక గదుల ఇండ్లు మంజూరై గృహప్రవేశం చేసి నివసిస్తున్న లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించడం జరిగిందన్నారు.ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.రెండో విడతలో డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు సాధ్యమైనంత త్వరలోనే కేటాయించడం జరుగుతుందన్నారు.రెండు పడక గదుల ఇండ్ల వద్ద మిగిలి ఉన్న విద్యుత్ పనులను త్వరగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.నర్సింగ్ కళాశాల పనులు కూడా పూర్తి కావస్తుండడంతో ఈనెల 19న ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కేంద్రీయ విద్యాలయం కూడా ఇక్కడికి సమీపంలోనే ఏర్పాటు కానుండడంతో ఈ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ,రెండు పడక గదుల ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ మ్యాపును పరిశీలించి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కళాశాల వద్ద సిసి రహదారి, ఇతర పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు పరిశీలించారు.నిబంధనల ప్రకారం 5 ఎకరాల స్థలాన్ని విద్యాలయానికి కేటాయించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే కేంద్రం నుంచి సంబంధిత అధికారులు గద్వాలకు వచ్చి స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణం పూర్తయ్యే వరకు వచ్చే విద్యా సంవత్సరంలో తాత్కాలికంగా గద్వాల కేజీబీవీ లో తరగతులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మనారాయణ,విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, టీజీ ఎంఎస్ ఐడీసీ ఈఈ వేణుగోపాల్,ఏఈ రహీం,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ,గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌తో క్రీడా ప్రతిభను ప్రదర్శించే అవకాశం

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఔత్సాహిక క్రీడాకారులు సీఎం కప్ ద్వారా తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని,యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా ఖ్యాతిని రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం సీఎం కప్-2025 పోస్టర్లను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ ఐడిఓసిలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 12,13 తేదీలలో జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో టార్చ్ ర్యాలీ ఉంటుందన్నారు.ఈ టార్చ్ ర్యాలీలో అన్ని మండలాల విద్యార్థికారులు,ఎంపీడీవోలు తహసిల్దారులు,క్రీడా సంఘాల ప్రతినిధులు,వ్యాయామ ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారులు,క్రీడాకారులు పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామీణ స్థాయిలో క్రీడలు నిర్వహించి,మండల స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేయాలన్నారు.మండల స్థాయిలో ఈ నెల 28 నుంచి 31వరకు,నియోజవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3




నుంచి 7 వరకు,జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు పోటీలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి పంపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ కృష్ణయ్య,ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు,అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు బీసన్న,ఫుట్బాల్ సంఘం కార్యదర్శి విజయ్,బషీర్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు,మేకల్లో అమ్మతల్లి వ్యాధి నివారణకు టీకాలు

**మల్దకల్ జనవరి 09(ప్రజా జ్యోతి డివిజన్):**
శుక్రవారం మల్దకల్ మండలంలోని అమరవాయి,మద్దెలబండ గ్రామాలలో గొర్రెలు,మేకలకు అమ్మతల్లి(పాక్స్)వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ సందర్భంగా పశువైద్యాధికారులు డా.ఉష,డా.వినయ్ కుమార్ మాట్లాడుతూ,గొర్రెలు,మేకలలో అమ్మతల్లి/బొబ్బ రోగం(పాక్స్)వ్యాధి ఎక్కువగా వేసవి లేదా చలికాలంలో సోకుతుందని తెలిపారు.వైరస్ వల్ల కలిగే ఈ అంటువ్యాధి గాలి ద్వారా మంద మొత్తం వ్యాపిస్తుందని,మేకల కంటే గొర్రెలలో దీని తీవ్రత ఎక్కువగా ఉంటుందని వివరించారు.వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మందలో 50 శాతం వరకు గొర్రెలు మరణించే ప్రమాదం ఉంటుందన్నారు.వ్యాధి సోకిన గొర్రెలు,మేకలలో అధిక జ్వరం (106--107లీఫారెన్‌హీట్),చర్మంపై వెంట్రుకలు లేని భాగాల్లో,తోక కింద,పెదవులు,ముక్కు రంధ్రాలు,కనురెప్పలు,పొదుగుపై ఎర్రని బొబ్బలు,పొక్కులు ఏర్పడతాయని చెప్పారు.అలాగే కళ్ల నుంచి నీరు కారటం,నోటిలో నుంచి సొంగ కారటం,మేత తినకుండా బలహీనపడటం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.శ్వాసకోశ వ్యవస్థపై వ్యాధి ప్రభావం చూపితే గొర్రెలు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని,చూడి గొర్రెలకు వ్యాధి సోకితే ఈసుకొని పోతాయని పేర్కొన్నారు.ఇది తీవ్రమైన అంటు వ్యాధి కావడంతో ఒక్క జీవానికి వస్తే మంద మొత్తం వ్యాపిస్తుందని,అందువల్ల చికిత్స కంటే నివారణే మేలని వారు సూచించారు.అమరవాయి గ్రామ సర్పంచ్ టి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ,గొర్రెల



కాపారులు ఈ వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 1600 గొర్రెలు,100 మేకలకు అమ్మతల్లి వ్యాధి నిరోధక టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో అమరవాయి సర్పంచ్ టి.కృష్ణారెడ్డి, పశువైద్యాధికారులు డా.ఉష,డా.వినయ్ కుమార్,సిబ్బంది మధు,రాజేంద్ర,వెంకటేష్, గ్రామస్తులు మేస్త్రి నాగన్న,పి.తిమ్మప్ప,రాముడు,కె.గోపాల్, టి.గోపాల్,గొర్రెల కాపారులు ఎన్.వెంకట్ రాములు,శివ తదితరులు పాల్గొన్నారు.


# పెద్దమారూర్ లో ముఖ్యమంత్రి.సహాయనిధి చెక్కులు పంపిణీ

**చిన్నంబావి, జనవరి 9 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్ఓసీ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో మొత్తం రూ.2 లక్షల 39 వేల విలువైన చెక్కులను గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉప సర్పంచ్ ముగి నరేష్ యాదవ్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉప సర్పంచ్ ముగి నరేష్ యాదవ్ మాట్లాడుతూ, పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందేటప్పుడు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా సహాయం అందిస్తోందన్నారు. ఈ పథకం బడుగు, బలహీన వర్గాలకు ఎంతో.ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారు:బోయ. రమణయ్య రూ.60,000 ముగి బీరయ్య రూ.60,000 సాకలి సాయిలు రూ.55,000 జుర్రు కురుమయ్య రూ.59,000 ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతపాగ జయమ్మ, ఉప సర్పంచ్ ముగి నరేష్ యాదవ్, వార్డ్ సభ్యులు, బగ్గారి నరసింహారెడ్డి, విద్యాసాగర్ రావు, హనుమంతరావు, రాజ్‌కుమార్,లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు,పరశురాముడు,మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్,చుక్కారావ్,రాము,బత్తుల.వెంకటరాముడు, మధు, ఉపేందర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి"క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అలంపూర్ సిఐ




**అలంపూర్ జనవరి 09(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
ప్రజా జ్యోతి దినపత్రిక ఉమ్మడి జిల్లా క్యాలెండర్ ను శుక్రవారం అలంపూర్ సీఐ కార్యాలయంలో ప్రజా జ్యోతి క్యాలెండర్ ను సీఐ కె.రవిబాబు తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజా జ్యోతి క్యాలెండర్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు పోలీస్ శాఖ కార్యక్రమాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు.ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి జిల్లా స్టాఫర్ భీమరాయుడు,అలంపూర్ డివిజన్ రిపోర్టర్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణచేసిన ఇటిక్యాల ఎస్ఐ కె.రవి




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 09:**
శుక్రవారం రోజున ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఇటిక్యాల ఎస్.ఐ. కె.రవి ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ..ప్రజా జ్యోతి క్యాలెండర్ ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు పోలీస్ శాఖ కార్యక్రమాలపై అవగాహన కలుగుతుందని తెలిపారు.ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. సమాజంలో శాంతి వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి జిల్లా స్టపర్ భీమరాయుడు, అలంపూర్ డివిజన్ రిపోర్టర్ గోపాల్,ఇతరులు సోమనాద్రి,రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సూపర్డెంట్‌ను కలిసిన పల్లెపాడు సర్పంచ్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 09:**
గద్వాల విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ శ్రీనివాస్ రెడ్డి ని శుక్రవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసిన పల్లెపాడు సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్ పి.బందెనవాజ్ శ్రీనివాస్ రెడ్డి ను శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారుమాట్లాడుతూ..పల్లెపాడు గ్రామంలో విద్యుత్ విషయంలో ప్రస్తావించడం జరిగింది గ్రామంలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా లైన్మెన్ ల ద్వారా సరిచేయాలని మాట్లాడడం జరిగింది. సూపర్డెంట్ సానుకూలంగా స్పందిస్తూ గ్రామంలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేయిస్తానని తెలపడం జరిగింది.



# ఎస్‌సీఎస్‌పీ కింద మొక్కజొన్న సైలేజ్ శిక్షణ ఇన్‌పుట్ పంపిణీ

## - 100 మంది ఎస్సీ రైతులకు ఆధునిక మేత పద్ధతులపై అవగాహన, పరికరాల పంపిణీ



**మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

షెడ్యూల్డ్ కుల ఉప ప్రణాళిక ( ఎస్సీ ఎస్పి) కింద "మెరుగైన మేత భద్రత కోసం మెరుగైన మొక్కజొన్న సైలేజ్ పద్ధతులను వ్యాప్తి చేయడం" అనే శిక్షణ కమ్ ఇన్‌పుట్ పంపిణీ కార్యక్రమాన్ని ఐసీఏఆర్ - ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైజ్ రీసెర్చ్, రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలోని రైతు వేదికలో విజయవంతంగా నిర్వహించారు.

స్థిరమైన మేత లభ్యతతో పాటు పశువుల ఉత్పాదకతను పెంపొందించడమే లక్ష్యంగా 100 మంది షెడ్యూల్డ్ కుల రైతులకు మొక్కజొన్న సాగు, సైలేజ్ తయారీ ఆధునిక పద్ధతులపై ఈ శిక్షణను అందించారు. శాస్త్రవేత్తలు సైలేజ్ టెక్నాలజీ తయారీ విధానాలను వివరించి, రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఎస్సీ ఎస్పీ చొరవలో భాగంగా, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి రైతుకు ఒక బ్యాటరీతో పనిచేసే స్ప్రేయర్, ఒక టార్పాలిన్, ఒక పారను పంపిణీ చేశారు. అదనంగా వ్యవసాయ యాంత్రీకరణను, సామూహిక సాగును ప్రోత్సహించేందుకు రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ( ఎఫ్ పీ ఓ లు) ఒక్కో మాన్యువల్ సీడర్ చొప్పున మొత్తం 10 మాన్యువల్ సీడర్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐసి ఏ ఆర్ - ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ హెచ్.ఎస్. జాట్ ముఖ్య అతిథిగా హాజరై, ఎస్సీ ఎస్పి పథకం ద్వారా షెడ్యూల్డ్ కుల రైతులకు లక్ష్యిత సామర్థ్య నిర్మాణం, సకాలంలో ఇన్‌పుట్ మద్దతు ఎంత కీలకమో వివరించారు. పశుగ్రాస భద్రతను బలోపేతం చేయడంలో, రైతుల ఆదాయాన్ని పెంచడంలో మొక్కజొన్న మరియు మొక్కజొన్న సైలేజ్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వ్యవసాయ ఇన్‌పుట్‌లను పంపిణీ చేశారు. బహుముఖ వినియోగం గల పంటగా మొక్కజొన్న ప్రాధాన్యతను వివరిస్తూ, ఐ ఐ ఎం ఆర్ వింటర్ నర్సరీ సెంటర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్ నీలం కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఏడాది పొడవునా పశుగ్రాస అవసరాలను తీర్చడంలో సైలేజ్ సాంకేతికత ఎంత ఉపయోగకరమో ఆయన నొక్కిచెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.ఎల్. జాట్, భూపేందర్ కుమార్ (ఐసి ఏ ఆర్ - ఐ ఐ ఎం ఆర్, లుధియాన), డాక్టర్ డి. భద్రు , జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేశ్, మండల వ్యవసాయ అధికారి బి. గోపీనాథ్, వ్యవసాయ విస్తరణ అధికారులు శేఖర్, నర్సింలు, శారద, సంతోష్, నాగేశ్వరీ, భవాని, ఏలీయా, శంకర్, గ్రామ సర్పంచ్ బండ గిరి ప్రసాద్, డిప్యూటీ సర్పంచ్ రవికిరణ్‌తో పాటు గ్రామ రైతులు జనార్ధన్ రెడ్డి, కె. శ్రీనివాస్ యాదవ్, పెంటయ్య, కె. మల్లికార్జున్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## - రూ.310 లక్షలతో నిర్మించిన నూతన ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రారంభం



**మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

నైపుణ్యాధారిత కోర్సుల ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు బంగారంగా మారుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో టి జీ బీ ఐ ఈ నిధులతో రూ.310 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "నన్ను ఎమ్మెల్యేగా చేసింది భగవంతుడో మీ కోసమే ఈ బాధ్యత ఇచ్చారు" అని భావోద్వేగంగా తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులు నైపుణ్యాధారిత విద్యను పొందుతూ ఉపాధి అవకాశాలను విస్తరించుకునేందుకు ఈ కళాశాల ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాధారణ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు అత్యంత అవసరమని, అందుకే ప్రభుత్వం ఒకేషనల్ విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని స్పష్టం చేశారు. ఈ కళాశాలలో అందించనున్న కోర్సులు విద్యార్థులను స్వయం ఉపాధి దిశగా నడిపించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను అందిస్తాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ పరికరాలు, ఆధునిక ల్యాబ్ సౌకర్యాలతో ఈ కళాశాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు ఇక్కడ చదువుకునేలా అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మీరు కోహినూర్ వజ్రాలుగా మారుతారని విద్యార్థులను ప్రోత్సహించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోయిన సమయం తిరిగి రాదని హితవు పలికారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రతి సారి కళాశాలకు వచ్చినప్పుడు రూపురేఖలు మారుతున్నాయని, చదువు విలువ తెలిసిన నాయకుడిగా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. మంచిగా చదువుకుని కళాశాల పేరు నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి హుండీ ఆదాయం రూ.29,42,618 లు



**మల్దకల్ జనవరి 09(ప్రజా జ్యోతి డివిజన్):**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు శుక్రవారం జరగగా రూ.29,42,618లు ఆదాయం లభించినట్లు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.బ్రహ్మోత్సవాల అనంతరం నిర్వహించిన హుండీ లెక్కింపులో గత ఏడాది రూ.25,62, 300 రాగా ఈసారి రూ.3,80,318లు ఆదాయం పెరిగిందని తెలిపారు.అలాగే చింతల ముని దేవాలయం ఆదాయం ఈసారి రూ.1,32,406లు ఆదాయం లభించిందని గత ఏడాది రూ.85,832లు వచ్చినట్లు తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగింది.సేవా సమితి సభ్యులు దాదాపు 200 మంది పాల్గొని హుండీ లెక్కింపు నిర్వహించారు.అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,బాబురావు,మధుసూదన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, దేవాలయ సిబ్బంది,వాల్మీకి పూజారులు,తదితరులు పాల్గొన్నారు.

### అంగరంగ వైభవంగా గురు గంగాధర మహాస్వామి జయంతి





**సదాశివపేట జనవరి 9 (ప్రజాజ్యోతి):-**

సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో జంగమయ్య గుట్ట క్షేత్రంలో గురు గంగాధర మహాస్వామి జయంతి అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ప్రధానంగా గోపూజ, ద్వారపూజ, శ్రీ శ్రీ శ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి నిర్వర్తించారు.

## సి యం. క్రీడా నిర్వహణ ర్యాలీ



**మునిపల్లి , జనవరి 9 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రములో నిర్వహించే సి యం.కప్ క్రీడల నిర్వహణ కు సంబంధించి,మునిపల్లి మండల కేంద్రములో పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించటం జరిగింది .ఈ కార్య కార్యక్రమం లో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు రామలింగం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి ,మెడల్ స్కూల్ వ్యాయమ ఉపాధ్యాయులు స్వాతి,కార్యాలయ సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి వేడుకలు

**చిన్నంబావి, జనవరి 9 ( ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చిన్నారి విద్యార్థులతో వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసేలా రంగవల్లి (ముగ్గులు) పోటీలు నిర్వహించి చిన్నారులను ప్రోత్సహించారు.పాఠశాల ఉపాధ్యాయుడు మధు విద్యార్థులతో కలిసి పతంగీలు ఎగరవేసి పండుగ వాతావరణాన్ని ఉత్సాహంగా మలిచారు. పిల్లల ఆనందోత్సాహాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు విద్యార్థులకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను వివరించారు.భోగి పండుగ పాత వస్తువులు, చెడు అలవాట్లు విడిచిపెట్టి కొత్త జీవితం ప్రారంభించాలనే సందేశాన్ని ఇస్తుందని తెలిపారు.సంక్రాంతి రైతుల కష్టానికి ఫలితం లభించిన ఆనందానికి ప్రతీకగా, సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే విశిష్టతను సూచిస్తుందని చెప్పారు.కనుమ రోజున పశువులను అలంకరించి పూజించడం ద్వారా రైతు జీవితంలో పశువుల ప్రాముఖ్యతను గుర్తుచేస్తారని వివరించారు.ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మన సంప్రదాయాలు, సంస్కృతి, ప్రకృతితో ఉన్న అనుబంధంపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల్లో ఉత్సాహం, ఆనందం మరింత పెరిగాయి.



# ఐఐఐటి లక్ష్యంగా చదవాలి

## హన్వాడలో పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ




**మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో, పట్టుదలతో చదివితే ఐఐఐటి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధించడం సాధ్యమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలంలో విద్యాభివృద్ధిని లక్ష్యంగా ఆయన తన స్వంత నిధులతో సిద్ధం చేయించిన డిజిటల్ కంటెంట్ ఆధారిత స్టడీ మెటీరియల్స్‌ను పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు.హన్వాడ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం), మహాత్మా జోతిబా పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకులచే రూపొందించిన ఈ డిజిటల్ స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ మెటీరియల్స్‌ను క్రమం తప్పకుండా సాధన చేస్తే విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకోవాలని, డిజిటల్ స్టడీ మెటీరియల్స్ ద్వారా విషయాలను సులభంగా అర్థం చేసుకుని నిరంతర సాధనతో ప్రతిభను మరింత పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఈ డిజిటల్ కంటెంట్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే ఐఐఐటి కళాశాలల్లో సీటు పొందే అవకాశం ఉంటుందని, అందుకే ఐఐఐటి లక్ష్యంగా పెట్టుకుని శ్రమకు తగ్గ ఫలితం సాధించేలా చదవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థుల విద్యాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింత సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువుపై పూర్తిగా దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమం ద్వారా చదువుపై ఆసక్తి పెరిగిందని విద్యార్థులు తెలిపారు. ఉచితంగా డిజిటల్ స్టడీ మెటీరియల్స్ అందించినందుకు ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్, హన్వాడ సర్పంచ్ ఇస్నాతి సుధాకర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మండలంలోని సర్పంచులు బొట్టు శ్రీను, లింగం నాయక్, శ్రీను నాయక్, నాయకులు దేవేందర్, శ్రీరాములు గౌడ్, రఘుపతి రెడ్డి, మేకల శివ, ఎంఈఓ గోపాల్ నాయక్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా కొండా శ్రీహరి బాధ్యతలు స్వీకరణ




**మల్దకల్ (ప్రజా జ్యోతి)**
:మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా కొండా శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు మల్దకల్ ఎస్సైగా విధులు నిర్వహించిన ఎస్సైను పరిపాలనా అవసరాల నేపథ్యంలో ధరూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ,శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ,ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రధాన కర్తవ్యమని తెలిపారు. పోలీస్--ప్రజల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి,మల్దకల్ మండలంలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.స్థానికులు, ప్రజాప్రతినిధులు నూతన ఎస్సై శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గత ఎస్సై మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో అందించిన సేవలను ప్రశంసిస్తూ,ధరూర్‌లో తన విధులు విజయవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.

## ధరూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా నందికర్ బాధ్యతలు స్వీకరణ




**ధరూర్ (ప్రజా జ్యోతి):**
ధరూర్ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా నందికర్ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన నందికర్‌ను పరిపాలనా అవసరాల నేపథ్యంలో ధరూర్‌కు బదిలీపై నియమించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై నందికర్ మాట్లాడుతూ,శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రధాన కర్తవ్యమని తెలిపారు. పోలీస్--ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తూ, ధరూర్ పరిధిలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తానని అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై నందికర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మల్దకల్‌లో అందించిన సేవలను ప్రశంసిస్తూ,ధరూర్‌లో కూడా సమర్థవంతమైన పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో నిరంతరంగా"ఫ్రైడే -డ్రైడే"



**చిన్నంబావి జనవరి 9 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి:మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం వర్కర్స్,విద్యార్థుల సహకారంతో ప్రతి శుక్రవారం నిరంతరంగా కొనసాగుతున్నది.ఉదయమే వర్కర్స్ హాస్టల్,పరిసరాలన్నీ శుభ్రం చేశారు.అనంతరం ఇంచార్జి వసతిగృహ సంక్షమ అధికారి రవీందర్ రెడ్డి విద్యార్థులతో సరదాగా గడిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ -శనివారం నుంచి శుక్రవారం వరకు స్కూళ్ళకీ సంక్రాంతి సెలవులు ప్రకటించిన దృష్టా ఇట్టి సెలవులలో సమయం వృధా చేసుకోకుండా,ఇన్నాళ్ల నేర్చుకున్న విద్యను సద్వినియోగం చేసుకోవాలి.ఈ పండగ కేవలం మన తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశమంతా వైభవంగా జరుపుకుంటారు.రైతులు శ్రమకోర్చి పండించిన పంటలను తమ ఇళ్ళకి తెచ్చుకునే పండగ.అందుకు దోహదం చేసిన సూర్యుడిని,అందుకు ప్రత్యక్షంగా,పరోక్షంగా వ్యవసాయంలో సహాయపడిన పశువులకు కృతజ్ఞతకు చిహ్నంగ జరుపుకునే పండగ ఇది.ఈ పండక్కి మరోపేరు మకరసంక్రాతి.ఈ పండక్కి సూర్యుడు ధను రాశినుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.అందుకే,ఈ పండుగను మకర సంక్రాంతి అని కూడా పిలుస్తారు.ఈ పండగ భక్తి,శ్రద్దలతో జరుపుకుంటే,పితృదేవతల అనుగ్రహాన్ని పొందుతారని ప్రతీతి.ముచ్చటగా మూడు రోజులు జరుపుకునే భోగి,సంక్రాంతి,కనుమ పండుగలకి,ఎక్కడెక్కడో ఉండే మన ఇంటివాళ్ళే కాకుండా,బంధువులు,ఆత్మీయులు కూడా వచ్చి,పండగ అత్యంత కోలాహలంగా జరుపుకుంటారు.అలాంటి సంక్రాంతి పండగ మీ అందరి జీవితాల్లో సరికొత్త క్రాంతిని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,హాస్టల్ విద్యార్థులకు,వర్కర్స్ అందరికి "సంక్రాంతి"శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి వసతిగృహ సంక్షమ అధికారి రవీందర్ రెడ్డి తో పాటు,విద్యార్థులు,వర్కర్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కావాలి:మ్యాతరి కృష్ణ

**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి09:**
నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూర్ మండలంలోని భూనీడ్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ మ్యాతరి కృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల శారీరక,మానసిక,సామాజిక నష్టాలు కలుగుతాయని తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్ వినియోగించబోమని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యక్తిత్వ వికాసం - సామాజిక సేవే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ శిబిరాలు

**మల్దకల్ (ప్రజా జ్యోతి):**
మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్--1 ఆధ్వర్యంలో నేతువానీపల్లి గ్రామంలో,యూనిట్--2 ఆధ్వర్యంలో నేతువానిపల్లి తాండ గ్రామంలో ప్రత్యేక శీతాకాల శిబిరాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. కృష్ణ తెలిపారు.ఈ శిబిరాల ప్రారంభ కార్యక్రమానికి అతిథులుగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ నాయక్,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) హాజరయ్యారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ జి.కృష్ణ మాట్లాడుతూ,ఎన్ఎస్ఎస్ విద్యార్థుల్లో సేవాగుణంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని అన్నారు.ఈ ప్రత్యేక శీతాకాల శిబిరంలో భాగంగా వారం రోజుల పాటు విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై పరిసరాల పరిశుభ్రత,మూఢనమ్మకాల నివారణ,ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ,తమ గ్రామాన్ని శిబిరానికి ఎంపిక చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ క్రమశిక్షణ,సేవా భావంతో గ్రామ చైతన్యంలో భాగస్వాములు కావడం ప్రశంసనీయమని పేర్కొని,పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.స్థానిక పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ,వాలంటీర్లు ముఖ్యంగా బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు యూనిట్--1 రామాంజనేయులు గౌడ్,యూనిట్--2 భాగ్యలక్ష్మి,అధ్యాపకులు నరసింహులు,శ్రీకాంత్,రాఘవేంద్ర,సుధాకర్,అలాగే అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి


## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 09(ప్రజా జ్యోతి డివిజన్)**
:వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా సంబంధిత అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జల జీవన్ మిషన్,జిల్లా నీటి మరియు పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్, హర్ ఘర్ జల్,తదితర కార్యక్రమాలు తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఉద్దేశించినవని పేర్కొన్నారు.ఈ నెల మూడవ వారంలోగా ప్రతి మండలంలో రెండు ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలలో విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు.ఆయా గ్రామాలకు సంబంధించిన పూర్తి తాగునీటి సమాచారాన్ని ఈ- పంచాయతీ డాష్ బోర్డులో జనవరి 26 లోగా అప్లోడ్ చేసేలా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు లేనప్పటికీ సరఫరా లో ఆకస్మికంగా వచ్చే ఇబ్బందులను అప్పటికప్పుడు పరిష్కరించేలా ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు.జిల్లాలో ఇప్పటికే ఉన్న వివిధ త్రాగునీటి పథకాలు,వాటి నిర్వహణ, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పూర్తి అవగాహనతో పని చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే వివిధ తాగునీటి పథకాలకు నిధులను పొందడం జరుగుతుందన్నారు.ఫలితంగా భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి



పౌరుడికి అవసరమైన నీటి సరఫరా చేసేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని 39 ప్రభుత్వ పాఠశాలలలో వివిధ కారణాలతో తాగునీటి సరఫరా నిలిచిపోయిందని విద్యాశాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ,ఈఈలు శ్రీధర్ రెడ్డి,పరమేశ్వరి,డిఈ కృష్ణ,ఆయా మండలాల ఏఈలు,భూగర్భ జల,వ్యవసాయ,అటవీ,గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఎస్పీగా పదోన్నతి పొందిన జానకికి శుభాకాంక్షలు వెల్లువ



**మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ జిల్లా సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న దరావత్ జానకి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జానకిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఆమె చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దళిత జాతి బిడ్డకు ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ మెంబర్ లాయర్ పట్టా అందుకున్న పసుపుల కృష్ణ

**కొల్లాపూర్ జనవరి 9 ప్రజా జ్యోతి**
మునిసిపల్ పట్టణ నాలుగో వార్డు కాలనీ వాసులు ఎస్సీ మాదిగ పసుపుల బాలమ్మ భర్త బాలస్వామి వారసుడు పసుపుల కృష్ణ. బడుగు బలహీన వర్గాల జాతి వారసుడు పసుపుల కృష్ణ లాయర్ పట్టా పొందారు, అనంతరం లాయర్ పట్టా పొందాలి అని మనసులో ఒక గోల్ సిద్ధాంతం పెట్టుకొని పట్టుదలతో చదివిఏ రోజైనా లాయర్ పట్టా నేను పొందాలి అని అనుకున్నాడు అదే కసి పట్టుదలతో రాత్రి వేయబగులు కష్టపడి చదివి ఆల్ ఇండియా బార్ కౌన్సిలర్ ఎగ్జామ్ పరీక్షలు రాసి ఉత్తీర్ణు సాధించి తెలంగాణ హైకోర్టులో జడ్జి మేడం చేతుల మీదగా లాయర్ పట్టా అందుకున్న పసుపుల కృష్ణ. అనంతరం చిన్నతనం నుంచి చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు పై చదువులు చదువుకోవడానికి కొల్లాపూర్ మునిసిపల్ పట్టణంలో అమాలి మూటలు మూసి మరియు పెయింటింగ్ కూలి పనికి పోయి వచ్చిన డబ్బులతో పై చదువులు చదివారు, అలా పని చేసుకుంటూ చదువుకుంటూ తల్లిదండ్రులను కుటుంబాన్ని పోషణం చేసుకుంటూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తేదీ.08-1-2026 రోజున హైకోర్టు జడ్జి మేడం చేతుల మీదుగా లాయర్ పట్టా అందుకున్న పసుపుల కృష్ణ. అతడి తల్లి తండ్రి కోరిక నాయన నువ్వు పెద్ద లాయర్ కావాలి అని తల్లిదండ్రులు ఎప్పుడూ అంటుండేవారు తల్లిదండ్రులు అతనిని ప్రోత్సహిస్తుంటే మా కుటుంబానికి ఏదో ఒక రోజు



నేను పేరు ప్రతిష్టలు తీసుకురావాలి అని నిర్ణయించుకొని పుట్టదలతో చదివి లాయర్ పట్టా పొదిలారు. తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మండలానికి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుక వచ్చిన దళిత బిడ్డ పసుపుల కృష్ణ అనంతరం ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని తల్లిదండ్రులు పుట్టిన ఊరు ప్రజలు ఆశీర్వదించారు.

# సంక్రాంతి పండుగ అంటేనే చిన్నారులకు గాలిపటాలు..ఎగరవేయడం చిన్నారులు చిందులు వేయడం

**కొల్లాపూర్ జనవరి 9 ప్రజా జ్యోతి**
సంక్రాంతి పండగ అంటేనే చిన్నారులకు గుర్తుకు వచ్చేది గాలిపటాలు ఆకాశంలోకి ఎగరవేయడమే చిన్నారులకు ఆనందం గాలిపటాలు పైకి ఎగురుతుంటే సంతోషంగా ఉత్సాహంగా చిన్నారులు చెందులు వేస్తారు. ఇది ఇలా ఉండగా గాలిపటాలకు వాడే దారము గాజు పెంకులతో తయారవుతుంది,ఆధారాన్నే చిన్నారులు గ్రామాలలో టౌన్ లో కిరాణం కొట్టులో కొనుక్కొని గాలిపటానికి దారం కట్టి పైకి ఎగరవేస్తారు అలా ఎగరవేసి గాలిపటాన్ని అటు ఇటు కదిలిస్తూ దారము వదులుతారు. ఆ సమయమున గాలిపటం కరెంటు తీగలకు తగిలి దారము తెగిపోతుంది తెగిన దారాన్ని చిన్నారులు వదిలేస్తారు, వదిలేసిన దారము రోడ్డు మార్గాన బైకు పైన వస్తున్న ప్రజలకు వేలాడుతున్న దారము కనపడదు కాబట్టి తెగిన దారము గొంతుకు చుట్టుకొని క్రిందపడి ప్రాణాలు పోతున్నాయి కాబట్టి ఆధారము మాములు దారము కాదు గాజు పెంకులతో తయారు చేసిన దారం కత్తి కన్నా షార్ప్ గా ఉంటుంది అనంతరం ప్రజలకు హానికరం కలుగకుండా గ్రామాలలో గాలిపటాలు ఎగర వేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరికైనా ఎక్కడైనా ఎప్పుడైనా గాలిపటాల వలన ప్రాణాలు పోయినా గాయాలపాలైన చట్టపరంగా నేరస్తులు అవుతారు. ఈ విషయాన్ని గ్రామాలలో టౌన్ లో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి పోలీస్ శాఖ వారి విజ్ఞప్తి.



# సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్ కుమార్ చొరవతో కంపతార చెట్ల తొలగింపు

**చిన్నంబావి,జనవరి 9 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండలం రత్నగిరి కాలనీలో ఇళ్ల మధ్యగా వెళ్లే జూరాల కాలువకు అడ్డుగా ఉన్న కంపతార చెట్లు, పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు. కాలువ పూర్తిగా మూసుకుపోవడంతో కాలువలో ఉన్న నీరు ముందుకు వెళ్లలేక నీళ్లు కాలువలో నుంచి ఉసిలి ఇళ్ల మధ్యలో చుట్టూ నిలిచిపోయి కాలనీ మొత్తం,జలమయమైంది.ఈ పరిస్థితితో ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమస్యను గమనించిన గ్రామ నూతన సర్పంచ్ దివ్యశ్రీ రంజిత్ కుమార్ వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.కాలనీవాసుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో జెసిపి తో జూరాల కాలువ ఇరువైపులా పెరిగిన కంపతార చెట్లను పూర్తిగా తొలగించారు. అలాగే.కాలువలో.పేరకుపోయిన పిచ్చి మొక్కలను వ్యర్థాలను కవర్లను శుభ్రం చేయించడంతో నీటి ప్రవాహం సాఫీగా కొనసాగుతోంది.ఈ చర్యతో కాలనీలో నిలిచిపోయిన నీరు బయటకు వెళ్లి ప్రజలకు ఊరట లభించింది. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌పై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యల పట్ల స్పందించే నాయకత్వానికి ఇది నిదర్శనమని గ్రామస్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిచ్చన్న, మునిస్వామి, స్వామి, మధు, వేణు, మల్లేష్, వంశి, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.






# లక్ష్యమే ఆయుధం.. విజయం ఖాయం

## – మహబూబ్‌నగర్‌లో ఘనంగా 'లక్ష్యసాధన – 2026' మోటివేషనల్ కార్యక్రమం










**మహబూబ్‌నగర్, జనవరి 9 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ పట్టణంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యపట్ల స్పష్టత పెంపొందించాలనే ఉద్దేశంతో రిషి విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్‌లో 'లక్ష్యసాధన--2026' మోటివేషనల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బ్రదర్ షఫీ ముఖ్య వక్తగా హాజరై విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి బ్రదర్ షఫీ ప్రసంగిస్తూ, లక్ష్య నిర్ధారణ ఎలా చేసుకోవాలి, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నిరంతర కృషి ఎంత ముఖ్యమో స్పష్టంగా వివరించారు. విజయం ఒక్కరోజులో రాదని, ప్రతి రోజు చేసే చిన్న ప్రయత్నాలే పెద్ద ఫలితాలకు దారితీస్తాయని విద్యార్థులకు సూచించారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిషి విద్యాసంస్థల చైర్మన్ వెంకటయ్యను అభినందించారు. విద్యార్థులు లక్ష్యబద్ధంగా చదివి, పోటీతత్వ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. రిషి విద్యాసంస్థల చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి, అలాగే విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన బ్రదర్ షఫీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ రిషి, మౌంట్ బేసిల్ డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, మోహన్ రెడ్డి, కృష్ణ, శిరీష, పూజిత, సుశాంత్, ప్రిన్సిపల్స్ వెంకటరమణ, సోమశేఖర్, రిషి జూనియర్ కళాశాల డీన్స్ భూపాల్ రెడ్డి, లక్ష్మరెడ్డి, కళ్యాణ్ బాబు, ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.



## చిన్నంబావి లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు

**-ఎత్తయిన భారీ వాహనం మొక్కజొన్న కోసే యంత్రానికి తగిలి సర్వీస్ వైరు తెగిపోవడంతో ఐమాక్స్ లైట్లకు సరఫరా పూర్తిగా నిలిచినట్లు గుర్తించారు.**

**-సర్పంచ్ దివ్యశ్రీ, రంజిత్ కుమార్ చొరవతో తక్షణ పరిష్కారం**

**చిన్నంబావి జనవరి 9 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో కొద్ది రోజులుగా ఐమాక్స్ లైట్లు పనిచేయకపోవడంతో గ్రామస్తులు, వారపు సంతకు వచ్చే వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రివేళ చీకటి అలుముకోవడంతో.ఈ పరిస్థితిని గమనించిన నూతన సర్పంచ్ దివ్యశ్రీ, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్‌లు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. భారీ వాహనం మొక్కజొన్న కోసే యంత్రానికి తగిలి సర్వీస్ వైరు తెగిపోవడంతో ఐమాక్స్ లైట్లకు సరఫరా పూర్తిగా నిలిచినట్లు గుర్తించారు.వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పాడైన సర్వీస్ వైర్లను తొలగించి కొత్త సర్వీస్ వైర్ తో మరమ్మతులు చేయించి, ఐమాక్స్ లైట్లను తిరిగి వెలుగులోకి తీసుకొచ్చారు. దీంతో మండల కేంద్రం చీకటిలో నుంచి బయటపడగా, గ్రామస్తులు ఆనందం వ్యక్తం.చేశారు.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఐమాక్స్ లైట్ల స్థానంలో నూతన టెక్నాలజీతో కూడిన అధునాతన బల్బులు ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ దివ్యశ్రీ.తెలిపారు.అదనంగా కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసి మండల కేంద్రాన్ని మరింత వెలుగులు నింపేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే.నిరుపయోగంగా ఉన్న హ్యాండ్‌బోర్‌ను త్వరలోనే మరమ్మతులు చేసి, మండల ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఉపయోగంలోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ దివ్యశ్రీ మాట్లాడుతూ, తాను బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజుల వ్యవధిలోనే గ్రామ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాత్రివేళ భద్రత, రవాణా సౌకర్యాల కోసం వీధి దీపాలు అత్యంత కీలకమని పేర్కొంటూ, ఇకపై ముందస్తు చర్యలతో సమస్యలను నివారిస్తామని అన్నారు.ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి, సమర్థవంతంగా పరిష్కారం చూపిన సర్పంచ్ దివ్యశ్రీ, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్‌లకు గ్రామస్తులు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు పరమళ్ళ ప్రకాష్, బాలస్వామి తదితరులు ఉన్నారు



## తీన్మార్ మల్లన్న పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం.

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం.రమేష్ యాదవ్.

**మునిపల్లి ,జనవరి 9 (ప్రజా జ్యోతి):**

ఎమ్మెల్సీ కవిత అనుచరులు తీన్మార్ మల్లన్న పై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి యం.రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్సీ కవిత అనుచరులు మీడియా ముందుకు వచ్చి చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి పస లేదని విమర్శించారు.గతములో మల్లన్నపై జరిగిన దాడులను గుర్తుచేస్తూ,భయభ్రాంతులకు గురి చేయటము అప్రజాస్వామికమని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న రాష్ట్రములో బీ సీ లకు రాజ్యాధికారం కోసం పోరాడుతూ,రాజ్యాంగ బద్దంగా హక్కుల ను అడుగుతున్నారని,సమసమాజ మార్పు కోసం కృషి చేస్తున్నారని గుర్తుచేశారు.మిడియాపరంగా,రాజకీయ పరంగా, బీ సీ ల హక్కుల కోసం నిరంతరము స్వార్థములేకుండా పోరాడుతున్న మల్లన్న స్పూర్తి అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వానికి నేటి యువతీ యువతులకు,చైతన్య రూపమని అన్నారు.మల్లన్నపై కవిత అనుచరులు చేసిన అనుచిత వ్యాఖ్యలు పైన పోలీసులు వెంటనే స్పందించాలని,అరెస్ట్,చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీ సీ, లు బహుజనులు ఏకమై బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో టీ.ఆర్.పి.మునిపల్లి మండల అధ్యక్షులు యూసుఫ్,మైభలి,సురేష్,బిస్మిల్లా,నర్సింలు,నర్సింహ్మారెడ్డి,పాల్గొన్నారు



# ధ్యానం చేద్దాం.. ధన్యులమవుదాం

**మనలోని అంతర్ చైతన్యాన్ని మేల్కొల్పి తద్వారా ఆరోగ్య ఆనందము జీవితం వైపు నడిపించే మహోన్నత సాధన మార్గమే ధ్యానం**

**ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస**






**కొల్లాపూర్ జనవరి 9 ప్రజా జ్యోతి**

మునిసిపల్ పట్టణ కేంద్రంలో ఆత్మ జ్ఞాని పిరమిడ్ ధ్యాన కేంద్రం వార్షికోత్సవల సందర్భంగా మెగా శాఖాహేర ర్యాలీ కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న రామాలయం టెంపుల్ దగ్గర నుండి నినాదాలు చేసుకుంటూ వరుసగా ర్యాలీ జగజీవన్ రామ్ విగ్రహం దగ్గరికి ర్యాలీగా వెళ్లారు. ధ్యానం చేసే విధానం హాయిగా కూర్చొని చేతులు రెండు కలిపి పట్టుకొని ప్రశాంతంగా కళ్ళు రెండు మూసుకొని సహజంగా జరుగుతున్న శ్వాస క్రియను మాత్రమే గమనిస్తూ ఉండాలి అంతే ఇదే ధ్యానం అంటే, ధ్యానం ఎంతసేపైనా ఎక్కడైనా ఎప్పుడైనా ఏ వయసు వారైనా చేయవచ్చు సమూహిక ధ్యానం పౌర్ణమి ధ్యానం పిరమిడ్ లాలో ధ్యానం అన్నవి విశేష ఫలితాలను ఇస్తాయి. పక్షికి ఎగరడం కోసం రెండు రెక్కలు ఎలా అవసరమో అదేవిధంగా మానవుడిలో మానవత్వం ఆపై దైవత్వం అంకురించాలంటే కావలసినవి కూడా రెండు ఒకటి ప్రతిజ్ఞ రెండు కరుణ ప్రతిజ్ఞకు మొదటి అడుగు ధ్యానం కరుణకు మొదటి అడుగు శాకాహేరం కనుక హింసను వదిలిపెట్టి హంస శ్వాసను పట్టాలి అంటే శ్వాస మీద ధ్యాసఏ ధ్యానం ప్రతి మనిషి చేయాలి అప్పుడే సమాజము బాగుంటదని. సొసైటీలో మాంసం తినేవారిలో క్రమంగా మానవత్వం పోయి మృగత్వం వస్తుంది అతని స్వభావం హింసాత్మకంగా మారుతుంది అతనిలో ప్రేమ దయ అన్నవి మచ్చుకైనా నరకకుండా పోయి మాంసాహేరం దరిద్రానికి ఆరోగ్యానికి నేరాలకు అశాంతికి అస సహనానికి చికాకులకు అపరిశుభ్రతకు దోహేదం చేస్తుంది మద్యానికి బానిస అయ్యేలా చేస్తుంది అందువలన ప్రతి మనిషి ధ్యానం చేయాలి అప్పుడే సమాజం బాగుంటుంది.

పిరమిడ్ స్విరిచ్ వల్ సొసైటీ మూమెంట్ ఇండియా వారు పట్టణ పరిధిలో ర్యాలీగా వెళుతూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీలో అవగాహన కార్యక్రమం జిల్లా న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో**




**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 09:**

గద్వాల జిల్లా పట్టణ కేంద్రంలో శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు.యువకులు మత్తు పదార్థాల మరియు నియంత్రణ అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ..యువత దేశనికి భవిష్యత్తు అని వారు మంచి విలువలు క్రమశిక్షణ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.స్వామి వివేకానంద ఆశయాలను స్మరించుకుంటూ యువత లక్ష్య సాధనలో కృషి చేయాలనిపిలుపునిచ్చారు.అదేవిధంగా మత్తు పదార్థాల దుష్ప్రభావాలు వాటి వల్ల కలిగే శారీరక మానసిక సామాజిక సమస్యలను వివరించారు.ఫోక్సో చట్టం పౌరుల హక్కుల గురించి వివరించారు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఎదురైతే న్యాయ సేవల సంస్థలను ఆశ్రయించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహేందర్, పి.ఎల్.వి పరుశురాం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**9 కోట్ల నిధులతో పలు వార్డులలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**




**కల్వకుర్తి, జనవరి 9 (ప్రజా జ్యోతి):**

రైతు సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పలు వార్డులలో 9 కోట్ల నిధుల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు. సిలార్ పల్లి ఆరో వార్డులో మూడు కోట్ల 9 లక్షల 24 వేల రూపాయలతో 33/11 విద్యుత్ సబ్ సబ్ స్టేషన్ తో పాటు సిసి రోడ్డు, మురుగు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ సిలార్ పల్లి సమీపంలో గల ఈదుల చెరువును మినీ ట్యాంక్ బండ్ గా నిర్మిస్తున్నామని అందుకు మూడు కోట్ల 80 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. కల్వకుర్తికి ద్వారా సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే కొనియాడారు. మన ప్రాంతవాసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజిసింగ్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు ఎస్ ఇ నరసింహేరెడ్డి, తాసిల్దార్ ఇబ్రహీం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, జీడిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు గోరటి శీను, ఎజాజ్ సతీష్, షాన్వాస్ ఖాన్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ ,తదితరులు ఉన్నారు.

## ఇండిపెండెంట్ గా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన సోమశిల గ్రామ సర్పంచ్ కాటం వెంకటలక్ష్మ



**కొల్లాపూర్ జనవరి 9 ప్రజా జ్యోతి**

మంత్రి జూపల్లి కృష్ణారావు వల్లే సోమశిల గ్రామం అభివృద్ధి చెందుతుందని భావించిన ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కాటం వెంకటలక్ష్మ సోమశిల గ్రామంలో ఇండిపెండెంట్ గా నిలబడి విజయం సాధించి గ్రామ డెవలప్మెంట్ అభివృద్ధి కొరకు సర్పంచ్ కాటం విజయలక్ష్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారితోపాటు వార్డులో గెలిచిన సభ్యులు అందరూ కలిసి మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో సోమశిల గ్రామ ప్రస్తుత,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి, జనవరి 9 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ నిబంధనలు పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో90 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ తో కలిసి ప్రొసీడింగ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పేదలకు సంక్షమ పథకాలు అందుతున్నాయని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు.24 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జీడిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు గోరటి శీను, ఎజాజ్ సతీష్, షాన్వాస్ ఖాన్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ ,తదితరులు ఉన్నారు.



## మాజీమంత్రి కేటీఆర్ని కలిసిన ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి,జనవరి 9 ( ప్రజా జ్యోతి):**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని శుక్రవారం వారి నివాసంలోని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి వెంట కార్యకర్తలు ఉన్నారు.

